# మత్స్యకారులకు సర్కార్ అండ..!

- త్వరలో భూత్పూర్‌కు అతిపెద్ద మత్స్య పరిశ్రమ
- మత్స్యకారుల సంక్షేమానికి రూ.1000కోట్లు
- మత్స్యకారుల సంక్షేమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ ప్రతినిధి,జనవరి10,ప్రభాతవార్త :** మత్స్య కారులకు సర్కార్ అండగా ఉందని, వారి సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో రూ. 1000కోట్లు చేసిందని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి తెలిపారు. భూత్పూర్ మున్సిపాలిటీ కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో మత్స్యకారుల సంక్షేమ సంఘం క్యాలెండర్‌ను మంగళవారం ఆవిష్కరించారు. జిల్లా మత్స్య కార సంఘం ఇన్‌చార్జి మం మోని సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముదిరాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బండ ప్రకాశ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 5వేల ఆయకట్టు కలిగిన కర్వెన్ రిజర్వాయర్ ప్రారంభమైతే అందులో కోటి చేపలను విడుదల చేస్తామని తెలిపారు. అపారమైన మత్స్య సంపద నమ సొంతమవుతుందన్నారు. తెలంగాణ ఏర్పడక ముందు మం డలంలో 5వేల ఎకరాలు సాగైతే గొప్ప లని, ప్రస్తుతం 90 వేల ఎకరాలకు నీళ్లు పారేలా చేసిన ఘనత సీఎం కేసీఆర్ దేనన్నారు. దేశంలో చేపపిల్లలు, వాహనాలు ఉచితంగా సబ్సిడీతో అందించే పథకం ఎక్కడా లేదన్నారు. గతంలో ఊరిలో ముదిరాజ్ కుటుంబాలు కలిసి డబ్బులు వేసుకొని ఆంధ్రాకు వెళ్లి చేపపిల్లలను తెచ్చుకునే దుస్థితి ఉండేదన్నారు. ప్రస్తుతం



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ఆల,ఎమ్మెల్సీబండ ప్రకాశ్

తెలంగాణ ప్రభుత్వం ప్రతి ఊరి చెరువులో ఉచితంగా చేపపిల్లలను విడుదల చేస్తున్నదన్నారు. దేశంలో అతిపెద్ద అధునాతన మత్స్య పరిశ్రమ 2ఎకరాల్లో భూత్పూర్‌లోనే ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ఎమ్మె ల్సీ బండ ప్రకాశ్ మాట్లాడుతూ తెలంగాణకు ఏర్పాటుకు ముందు తర్వాత మత్స్యకారుల పరిస్థితి ఒకసా రి బేరీజు వేసుకోవాలన్నారు. మత్స్యకారులకు 38 రకాల పథకాలు, 63వేల ద్విచక్ర వాహనాలు, 600 బొలెరోలు, సబ్సిడీతో అందజేసిన ఘనత సీఎం కేసీఆర్‌దే అన్నారు. లక్ష రూపాయల పథకం ఉన్నా కేవలం 25శాతం అంటే రూ.25వేలు మాత్రమే కడితే మిగతా సబ్సిడీ అందేదని గుర్తుచేశారు. ప్రస్తుతం 18ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరికీ సొసైటీలో సభ్యత్వం ఇస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ముడా చైర్మన్ గంజి వెంకన్న, మున్సిపల్ చైర్మన్ సత్తూరు బస్వరాజ్ గౌడ్, సింగిల్‌విండో చైర్మన్ అశోక్‌రెడ్డి,డైరెక్టర్లు చంద్రశేఖర్ గౌడ్, సాయిలు, యువజనం సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీను, నాయకులు గోప్లాపూర్ సత్యనారాయణ, వెంకటయ్య, వెంట్రాములు, వెంకటరాజు పాల్గొన్నారు.

# ప్రజలను గుండెల్లో పెట్టుకొని కాపాడుకుంటాం...

**- కళ్యాణలక్ష్మితో ఆగిన పేదింటి తల్లిదండ్రుల ఆత్మహత్యలు:- ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 10, ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలోని ప్రజలకు ఏ కష్టం వచ్చి న గుండెల్లో పెట్టుకొని కాపాడుకుంటానని ఎమ్మెల్యే మర్రి జ నార్ధన్‌రెడ్డి అన్నారు. మంగళవారం నా గర్‌కర్నూల్ నియో జకవర్గ పరిధిలోని అన్ని మండలాలకు సంబంధించిన 367 మంది కళ్యాణలక్ష్మి, షాది ము బారక్ లబ్ధిదారులకు, 124 మంది సీఎం రిలీఫ్ ఫండ్ బాధితులకు ఎమ్మె ల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి ఎమ్మెల్యే క్యాం ప్ కార్యాలయంలో డీసీసీబీ డైరెక్టర్ జక్కా రఘునందన్‌రెడ్డితో కలిసి పంపి ణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 60 సంవత్సరాల



లబ్ధిదారులకు చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి

పాలనలో పేదింటి ఆడపిల్లల తల్లిదండ్రులు ఎదిగిన ఆడబిడ్డ లకు వివాహాలు చేయలేక ఆత్మహత్యలు చేసుకునే వారని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు సర్వే నిర్వహించి కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ పథకాలను ప్రవేశ పెట్టి పేదింటి ఆడబిడ్డల తల్లిదండ్రుల ఆత్మహత్యలను ఆపి ఉపశమనం కలిగించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందని ఆయన పేర్కొన్నారు. కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ పథకాలతో పాటు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందే విధంగా చొరవ తీసుకుంటున్నామని ఆయన అన్నారు. పెళ్ళిళ్లు చేస్తున్న ఆడబిడ్డల తల్లిదండ్రులు పెళ్లి కార్డును స్థానిక రెవెన్యూ అధికారులకు అప్పగిస్తే లగ్గం రోజే కళ్యాణలక్ష్మి డబ్బులను చెక్కు రూపంలో అందించేందుకు కృషి చేస్తాన్నారు. కరువుతో కటకటలాడుతున్న రైతులకు ఊరట కలిగించేందుకు కేఎల్ఐ సాగునీటిని అందించి వ్యవసాయానికి పెద్దపీట వేశామని ఆయన అన్నారు. రైతుబంధు, రైతుభీమా పథకాలను ప్రవేశ పెట్టి వ్యవసాయ సాగుకు తోడ్పడటంతో పాటు మృతి చెందిన రైతు కుటుంబాన్ని ఆదుకుంటూ వ్యవసాయంపై రైతులకు మక్కువ కలిగే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఆయన పేర్కొన్నారు.నాగర్‌కర్నూల్‌ను అభివృద్ధి పర్చేందుకు ఈ ప్రాంత ప్రజలు నాపై నమ్మకం ఉంచి ఎమ్మెల్యేగా గెలిపించిన ప్రతి పౌరుడి రుణం తీర్చుకునేందుకు ఈ ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరిచేందుకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు తదితరులు ఉన్నారు.

# ఘనంగా జాతీయ యూత్‌డే క్రీడోత్సవాలు..

**జిల్లా స్థాయికి ఎంపికైన క్రికెట్, వాలీబాల్ జట్లు: జిల్లా ఎస్పీ**



**గద్వాల టౌన్, జనవరి 10 ప్రభాతవార్త :** కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా జాతీయ యూత్‌డేను పురస్కరించుకుని జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రెండు రోజులపాటు ఈనెల 11,12 తేదీలలో జిల్లాస్థాయిలో క్రికెట్, వాలీబాల్ అథ్లెటిక్స్ 100,200,800ల మీటర్ల రన్నింగ్, లాంగ్‌జంప్ క్రీడోత్సవాలు జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో తలపడి జిల్లా స్థాయిలో క్రికెట్, వాలీబాల్ జట్లు ఎంపికయ్యాయని ఎస్పీ రంజన్ రతన్‌కుమార్ తెలిపారు. జిల్లా పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో కమ్యూనిటి పోలీసింగ్‌లో భాగంగా జాతీయ యూత్‌డేను పురస్కరించుకుని యువతకు రెండు రోజులపాటు జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జిల్లాస్థాయి క్రికెట్, వాలీబాల్, అథ్లెటిక్స్ 100 మీటర్లు, 200మీటర్లు, 800ల మీటర్ల రన్నింగ్, లాంగ్‌జంప్ పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ రంజన్ రతన్‌కుమార్ తెలిపారు. కమ్యూనిటీ పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో కమ్యూనిటీ పోలీసింగ్‌లోల భాగంగా జాతీయ యూత్ డేను పురస్కరించుకుని యువతకు రెండు రోజుల పాటు జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జిల్లాస్థాయి క్రికెట్, వాలీబాల్, అథ్లెటిక్స్ 100 మీటర్లు, 200 మీటర్లు, 800ల మీటర్ల రన్నింగ్, లాంగ్‌జంప్ పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా యువతను క్రీడల వైపు ప్రోత్సహించేందుకు అలాగే పోలీస్ జాబ్‌లకు ప్రిపేర్ అయ్యే యువతకు ఉపయోగపడే విధంగా పై అథ్లెటిక్స్ పోటీలతో పాటు క్రికెట్, వాలీబాల్ పోటీలు కూడా మండల స్థాయిలో నిర్వహించడం జరిగింది. ఈవెంట్స్‌లలో మండల స్థాయిలో మొదటి స్థానంలో నిలిచిన వారికి నేటినుండి జిల్లా స్థాయిలో పోటీలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అలాగే వాలీబాల్‌కు సంబంధించి గద్వాల, అలంపూర్, శాంతినగర్ సర్కిల్‌లలో ఒక్కో సర్కిల్ నుండి ఎటీం, బి టీంలను ఫైనల్ చేయడం జరిగిందని వారికి జిల్లాస్థాయిలో పోటీలు నిర్వహిస్తామని, క్రికెట్‌కు సంబంధించి ఒక్కో సర్కిల్ నుండి వచ్చిన ఒక్కో టీంకు ఫైనల్ నిర్వహించడం జరుగుతుందని ఎస్పీ అన్నారు. జిల్లా స్థాయిలో మొదటి, రెండు స్థానాలను ఎంపిక చేయడం జరుగుతుందని గెలుపొందిన యువతకు చివరి రోజు 12వ తేదీన బహుమతులుగా స్పోర్ట్స్ కిట్స్ అందజేయడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. ఇతర వివరాలకై 917659947007 రిజర్వ్ ఇన్స్‌పెక్టర్‌ను సంప్రదించాలని కోరారు.

# నేడు మైసమ్మ జాతర మహోత్సవంలో పాల్గొన్న ఎంపి, ఎమ్మెల్యే

**నవాబ్‌పేట, జనవరి 10 ప్రభాతవార్త :** మంగళవారం మైసమ్మ జాతర మహోత్సవంలో భాగంగా ఎంపి శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిలు అమ్మవారిని దర్శించుకున్నారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షులు మాడెమోని నర్సింహులు, మార్కెట్ చైర్మన్, పాలకవర్గం, మండల ముఖ్య నాయకులు, ఆలయ కమిటి చైర్మన్, ఈఓ, పాలకవర్గ సభ్యులు, వివిధ గ్రామాల టిఆర్ఎస్ పార్టీ నాయకులు, యువకులు పాల్గొన్నారు.



# కార్యకర్తలే పార్టీకి బలం..!

**మహబూబ్‌నగర్ ప్రతినిధి,జనవరి10,ప్రభాతవార్త :** పార్టీ నిలబడాలంటే కార్యకర్తలే బలమ ని,వచ్చే ఎన్నికలవరకు పార్టీని మరింత బలో పేతం చేసేలా కృషి చేయాలని మాజీ ఎంపీ, బీజేపీ కార్యవర్గసభ్యుడు జితేందర్‌రెడ్డి తెలి పారు. హన్వాడ మండల కేంద్రంలో మంగళ వారం బూతుకమిటీ సమావేశం నిర్వహిం చారు.ఈ సమావేశానికి జితేందర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కార్యకర్తలే పార్టీకి కీలకమని,ఎంత బలంగా ఉంటే పార్టీ అంత పటిష్టంగా ఉంటుందన్నారు. అనంతరం బీజేపీలో చేరిన 30 మందికి కండువా వేసి ఆహ్వానించారు.కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు వీరబ్రహ్మాచారి,జిల్లాప్రధాన కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, పాలమూరు అసెంబ్లీ కన్వీనర్ అంజయ్య, హన్వాడ మండలాధ్యక్షుడు వెంకటయ్య,నాయకులు ఎన్‌పీ వెంకటేశ్, లింగన్న,బాలాగోపి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ ఎంపీ జితేందర్‌రెడ్డి

మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్/వనపర్తి/జోగులాంబ గద్వాల/నారాయణపేట



# అంధత్వ నివారణకై.. కంటివెలుగులు..!

**రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్‌శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి**



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ప్రజాప్రతినిధులు



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి నిరంజన్‌రెడ్డి



మాట్లాడుతున్న జడ్పీ చైర్‌పర్సన్ సరిత తిరుపతయ్య

**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 10 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్కరి కంటికి వెలుగులను అందించేందుకు ప్రజల అంధత్వ నివారణ కొరకు రాష్ట్ర ప్రభుత్వం కంటి వెలుగు రెండవ విడత కార్యక్రమాన్ని ఈనెల 18న ప్రారంబిస్తున్నామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్యారడైజ్ ఫంక్షన్ హాల్‌లో కంటి వెలుగు కార్యాచరణ సమీక్ష సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అధ్యక్షతన జరిగిన ఈ సమా వేశంలో నాగర్‌కర్నూల్ ఎంపి రాములు, జడ్పీ ఛైర్మన్ సరితా తిరుపత య్య, ఢిల్లీ అధికార ప్రతినిధి మంద జగన్నాథం, ఎమ్మెల్యేలు బండ్ల కృష్ణ మోహన్‌రెడ్డి, డా. అబ్రహాంలతో కలిసి జ్యోతిని వెలిగించి కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశంలోనే తెలంగా ణ రాష్ట్రం మొదటి విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేసి రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 18న చేపట్టిందని, కంటిచూపు తక్కువ ఉన్న వారికి పరీక్షలు నిర్వహించి ఉచితం గా కంటి అద్దాలు పంపిణీ చేస్తుందని తెలిపారు. ఈనెల 18 నుండి వంద రోజులపాటు జరిగే కంటి వెలుగు శిబిరాలలో గ్రామాలలోని సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ఎంపిపిలు, జడ్పీటిసిలు, అధికారులు సమిష్టిగా కృషి చేసి విజయవంతం చేయాలని కోరారు. సర్వేంద్రియానం నయనం ప్రధానం అనే విధంగా కంటిచూపు లేకుంటే లోకాన్ని చూడలేమని అన్నారు. ముఖ్య మంత్రి కెసిఆర్ ముందు చూపుతో కంటి వెలుగు కార్యక్రమం ఏర్పాటు చేశారని తెలిపారు. జిల్లాలో 255 గ్రామ పంచాయతీలు, 87 మున్సి పాలిటీ వార్డులు ఏకకాలంలో ప్రారంభిస్తారని, గ్రామ జనాభాను బట్టి గ్రామ, మండల స్థాయిలో ఒక ప్రణాళిక ప్రకారం ఉదయం 9 గం.ల నుండి సాయంత్రం 4 గం.ల వరకు క్యాంపులలో వైద్య సిబ్బంది, అంగన్‌వాడి, ఆశాలు ఉంటారని, ప్రజాప్రతినిధులు క్యాంపులకు చేరువలో ఉండి 18 సంవత్సరాలు పూర్తయిన ప్రతి ఒక్కరిని క్యాంపులకు తరలించి కంటి పరీక్షలు నిర్వహించేలా చూడాలన్నారు. ప్రైవేట్ ఆసుపత్రికి వెళితే ఖర్చు ఎక్కువ అవుతుందని ప్రజలకు అవగాహన కల్పించి ప్రతి ఒక్కరిని క్యాంపులకు తరలించాలని అన్నారు. పంచాయతీ సెక్రెటరీలు, సర్పంచ్‌లు, ప్రజా ప్రతినిధులు స్థానికంగా జరిగే ఏర్పాట్లు కుర్చీలు, షామియానాలు, వీలైతే ప్రజాప్రతినిధులు ప్రతి క్యాంపులో క్యాంపుకు వచ్చిన వారికి భోజన సదుపాయాలు కల్పించాలని కోరారు. అన్నిదానాలలో అవయవదానం గొప్పదని, ఎవరైనా దాతలు ముందుకు వచ్చి కళ్ళు దానంచేస్తే వారిని నమోదు చేసుకోవాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఆరోగ్య తెలంగాణ దిశగా అడుగులు వేస్తూ అన్ని జిల్లా కేంద్రాలలో మెడికల్ కళాశాలలు ఏర్పాటు చేయడం జరిగిందని, నర్సింగ్ కళాశాలలు ఏర్పాటు చేయడం వల్ల నిపుణులైన డాక్టర్లు మన రాష్ట్రంలోకే వస్తారని అన్నారు. ప్రతిష్టాత్మకమైన 100 రోజుల కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజాప్రతినిధులు విజయవంతం చేయాలని కోరారు. జడ్పీ ఛైర్‌పర్సన్ సరిత తిరుపతయ్య మాట్లాడుతూ ప్రపంచంలో ఇప్పటి వరకు ఈ కార్యక్రమం చేపట్టలేదని, తెలంగాణ ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపట్టిందని, గిన్నిస్ రికార్డులో వచ్చే విధంగా చేయాలని, ఈ కార్యక్రమంపై ప్రజలకు నమ్మకం కలిగించాలని, తన పుట్టినరోజు సందర్భంగా తన కళ్లుదానం చేస్తానని జడ్పీ ఛైర్మన్ తెలిపారు. ఈనెల 18 నుండి రెండో విడత కార్యక్రమాల్లో అందరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో పాల్గొన్న మంద జగన్నాథం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమం ద్వారా దేశంలోనే గొప్పపేరు వస్తుందని ప్రపంచంలోనే గుర్తింపు తీసుకువస్తుందని అన్నారు. ఎంపి రాములు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న కార్యక్రమం కంటి వెలుగు వంద రోజుల పాటు జరుగుతుందని ప్రజాప్రతినిధులు, అధికారులు గ్రామాలలో పర్యటించి కంటి రోగులను క్యాంపులకు తరలించి ఉచితంగా కంటి అద్దాలు ఇప్పించాలని అన్నారు. వీలైతే తాను కూడా క్యాంపులలో పర్యటిస్తానని ఎంపి తెలిపారు. జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి మాట్లాడుతూ జిల్లాలో ఈఎల 18 నుండి వంద రోజుల పాటు ఉచిత కంటి పరీక్షలు జరుగుతాయని తెలిపారు. జిల్లాలో 25 టీంలు ఏర్పాటు చేసినట్లు ప్రతి టీం అన్ని శిబిరాలను పర్యవేక్షిస్తుందని అన్నారు. కంటి వైద్య శిబిరాలకు తాగునీరు, టాయిలెట్లు, షామియానా, కుర్చీలు, అన్ని సౌకర్యాలు ఉండేలా చూడాలని ఎంపిడిఓలకు, సర్పంచ్‌లకు, పంచాయతీ కార్యదర్శులకు తెలిపారు. ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి మాట్లాడుతూ కంటి వెలుగు కార్యక్రమం మహోన్నతమైనదని అన్ని అవయవాల కన్నా కంటిచూపు ఉండడం అదృష్టం అన్నారు. డా. అబ్రహం మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు, అధికారులు గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పించి 18 సంవత్సరాలు పైబడిన కంటి రోగులను క్యాంపులకు తరలించాలని అన్నారు. ఈసందర్భంగా కంటి అద్దాలు పోస్టర్లను మంత్రి చేతుల మీదుగా విడుదల చేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అపూర్వచౌహాన్, జడ్పీవైస్ ఛైర్మన్ సరోజమ్మ, జడ్పీ సీఈఓ విజయనాయక్, డిఎంహెచ్ఓ శశికళ, రాష్ట్ర గిడ్డంగుల ఛైర్మన్ సాయిచందర్, జడ్పీటిసిలు, ఎంపిపిలు, సర్పంచ్‌లు,మున్సిపల్ ఛైర్మన్లు, సింగిల్‌విండో ఛైర్మన్లు, గ్రంథాలయ ఛైర్మన్, జిల్లా అధికారులు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సాగునీటి రాకతో రైతుల్లో ఆత్మవిశ్వాసం పెరిగింది..

**ప్రతి ఎకరాను సాగులోకి తేవాలన్నదే నాలక్ష్యం..**

**మెట్టుపల్లి లిఫ్టు ద్వారా 2వేల ఎకరాలు సాగులోకి..**

**రాష్ట్ర వ్యవసాయశాఖమంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి.**

వనపర్తి ప్రతినిధి,జనవరి 10 ప్రభాతవార్త: సాగునీటి రాకతో రైతుల్లో ఆత్మవిశ్వాసం పెరిగిందని ప్రతి ఎకరాలకు సాగునీరు అందిచడమే నాలక్ష్యమని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. వనపర్తి ఈదుల చెరువు దగ్గర రూ.92లక్షలతో నిర్మించిన మినీ లిఫ్టును మంగళవారం మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ మెట్టుపల్లి, రంగంగడ్డ, నందిమల్ల గడ్డ, మేఘ్యా తాండాకు చెందిన 2వేల ఎకరాలు ఈ లిఫ్టు ద్వారా సాగులోకి వస్తాయని తెలిపారు. కాల్వల ద్వారా సగునీరు అందని ప్రాంతాలకు మినీ ఎత్తిపోతల పథకాలతో సాగునీరు అందిస్తున్నట్లు తెలిపారు. చెరువులు, కుంటలను నింపి సాగునీటిని అందుబాటులోకి తేవాలన్నదే తన లక్ష్యమని అన్నారు. 5 చోట్ల నుండి 5 ప్రాంతాలకు సాగునీరు అందేలా ఈ లిఫ్టును రూపకల్పన చేయడం జరిగిందని మంత్రి తెలిపారు.



:మెట్టుపల్లి దగ్గర మినీ లిఫ్టును ప్రారంభిస్తున్న రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్ రెడ్డి

పట్టణ సమీపంలో వ్యవసాయ పొలాలు ఉన్న రైతులు ఆకుకూరలు, పాడి పశువులతో ఆదాయాన్ని వృద్ధి చేసుకుంటున్నారని మంత్రి

-మిగతా2లో..

# రైతు వేదికలను సద్వినియోగం చేసుకోవాలి

**ఆయిల్ ఫామ్ తోటల సాగు లక్ష్యాన్ని పూర్తి చేసిన సంబంధిత అధికారులను అభినందించిన కలెక్టర్**

**వనపర్తి ప్రతినిధి,జనవరి 10 ప్రభాతవార్త:** జిల్లాలో రైతులు ఆయిల్ ఫామ్ పంటలను సాగుచేస్తూ లక్ష్యాన్ని పూర్తి చేసినందుకు జిల్లా కలెక్టర్ షేక్‌యాస్మిన్ భాష సంబందిత అధికారులను అభినందించారు. మంగళవారం ఐడీఓసీ సమావేశ మందిరంలో ఆయిల్ ఫామ్ సాగుపై ఉద్యనశాఖ, వ్యవసాయశాఖ అధికారులతో ఆమె సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో 2500 ఎకరాలలో రైతులు ఆయిల్ పామ్ తోటలను సాగు చేస్తూ లక్ష్యన్ని చేరుకున్నట్లు ఆమె తెలిపారు. వ్యవసాయ, ఉద్యానశాఖ అధికారులు సమన్వయంతో లక్ష్యాన్ని చేరినట్లు, ఈ సందర్భంగా ఆమె వారిని అభినందించారు. రైతులు రైతు వేదికలను సద్వినియోగం చేసుకోవాలని సమావేశం ఏర్పాటు చేసి వారి సమస్యలను ఎప్పటికప్పుడు నివృత్తి చేసుకోవాలని ఆమె తెలిపారు. ఆయిల్ ఫామ్ రైతులకు వాట్స్ అఫ్ గ్రూప్ ఏర్పాటు చేసి వారి సందేహాలను అధికారులు నివృత్తి చేయాలని ఆమె అన్నారు. త్వరలో కొత్తకోట ఆయిల్ ఫామ్ ప్రాసెసింగ్ యూనిట్ ను ఏర్పాటు చేయడానికి కృషి చేస్తున్నట్లు ఆమె తెలిపారు. ఉద్యానశాఖ అధికారి సురేష్ మాట్లాడుతూ జిల్లాలో 12వేల ఎకరాలను ఆయిల్ ఫామ్ తోటలు పెంచుటకు స్థలాన్ని పరిశీలించినట్లు ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో 3వేల ఎకరాలకు మంజూరు చేయగా 2,500 ఎకరాల్లో తోటలను ఏర్పాటు చేసి లక్ష్యాన్ని పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు. వ్యవసాయ విస్తరణశాఖ అధికారుల సమన్వయంతో 3వేల ఎకరాలలో ఆయిల్ ఫామ్ మొక్కలు నాటేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. మరో పది రోజుల్లో 1040 ఎకరాల్లో మొక్కలు నాటేందుకు చర్యలు చేపట్టినల్లు ఆయన తెలిపారు. జిల్లాలోని నర్సరీలలో 3లక్షల42వేల నాణ్యమైన మొక్కలు అందుబాటులో ఉన్నట్లు ఆయన వివరించారు. సూర్యాపేట, నల్గొండ జిల్లాలకు మన జిల్లా నుండి నాణ్యమైన జిల్లా నుండి నాణ్యమైన మొక్కలను అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆయిల్ ఫామ్ తోటలను సాగు చేయుటలో రైతులకు అవసరమైన సలహాలు, సూచనలు అందిస్తూ వారిని ప్రోత్సహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆయిల్‌ఫామ్ తోటల సాగు ద్వారా రైతులు అధిక దిగుబడి పొందవచ్చునని, రైతులకు ఆర్థికంగా లాభం చేకూరుతుందని ఆయన అన్నారు. ఆయిల్ ఫామ్ తోటలతో పాటు అంతర పంటలను సాగు చేయవచ్చునని ఆయన అన్నారు. జిల్లా కలెక్టర్ చొరవతో లక్ష్యాన్ని చేరుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యానశాఖ అధికారి సురేష్, జిల్లా వ్యవసాయ అధికారి సుధాకర్ రెడ్డి, కృషి విజ్ఞాన కేంద్రం సైంటిస్ట్ రామ్మోహన్, ఎఓ రామ్‌చందర్ రావు, ప్రీ యూనిక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ అధికారి కుమార్, సురేష్ కుమార్, ఎడీఎ జిల్లా అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష

# స్వరాష్ట్రంలోనే అభివృద్ధి..!

- ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, ఎంపీ శ్రీనివాస్‌రెడ్డి
- పదో తరగతి విద్యార్థులకు క్విజ్ పోటీలు
- కోడ్గల్‌లో పలు అభివృద్ధిపనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు

**మహబూబ్‌నగర్ ప్రతినిధి,జనవరి10,ప్రభాతవార్త :** తెలంగాణ వచ్చాకే అబి వృద్ధి, సంక్షే మ ఫలాలు ప్రజలకు అం దుతున్నా యని ఎమ్మె ల్యే లక్ష్మారెడ్డి, ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం జడ్చర్ల మం డల పరిధి లోని కోడ్గల్ గ్రామంలో ఎంపీ, ఎమ్మె ల్యే పర్యటిం చారు. గ్రా మంలో సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు. నూతన మహిళా సంఘం భవనం, ఎస్సీ కమ్యూనిటీ హాల్ ప్రహరీ, అంగన్‌వాడీ సెంటర్ ప్రహరీకి నిర్మాణాలకు భూమి పూజ చేశారు. అనంతరం కోడ్గల్ జెడ్పీ హైస్కూల్‌లో బిగ్ హెల్ప్ ఫర్ ఎడ్యుకేషన్ సంస్థ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు క్విజ్ ఎపోటీలను ప్రారంభించారు. వ్యవసాంయ శాఖ ఆధ్వర్యంలో సబ్సిడీ కింద పైపులను పంపిణీ చేశారు. కోడ్గల్ గ్రామాభివృద్ధికి గ్రామ సంఘానికి రూ.26లక్షల 50వేల చెక్కును అందజేశారు. పాఠశాలలో విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ,ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణలోనే రైతుల బతుకులు బాగుపడ్డాయన్నారు. వ్యవసాయ రంగానికి అమలు చేస్తున్న పథకాలతో విప్లవం నెలకొందన్నారు. 24గంటల కరెంట్, రైతుబంధు, బీమా, విత్తనాలు, ఎరువులు, పంట కొనుగోళ్లు కూడా చేస్తూ అన్నదాతలకు సర్కార్ అండగా ఉందన్నారు. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న పథకాలు దేశం మొత్తం ఆకర్షిస్తున్నాయని, ఇతర రాష్ట్రాల సైతం ఇక్కడి పథకాలు అమలు చేయాలని కోరుతున్నారన్నారు. విద్యా, వైద్యం,వ్యవసాయం రంగాల్లో విప్లవాత్మకమైన మార్పులు చోటుచేసుకున్నాయన్నారు. జాయతీ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకొని జడ్చర్ల పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రీడా పోటీలను ఎంపీ, ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ యాదయ్య, మార్కెట్ కమిటీ అధ్యక్షుడు మన్యంగోవర్ధన్‌రెడ్డి, వైస్ చైర్మన్ డానిష్, సర్పంచుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రణీల్ చందర్, ఎంఈవో మంజులాదేవి,బీఆర్ఎస్ నాయలకులు నాగిరెడ్డి, ఇమ్ము,రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.



ప్రహరీ నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, ఎంపీ మన్నె



కోడ్గల్ గ్రామ సంఘానికి రూ.26లక్షల50వేల చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, ఎంపీ మన్నె

# సర్వేంద్రియానం నయనం ప్రధానం

## ●కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం: ఎంపీపీ కృష్ణ నాయక్

**ఖిల్లాఘణపురం, జనవరి 10 ప్రభాతవార్త:** మండల పరిషత్ సమావేశ మందిరంలో మంగళవారం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీపీ కృష్ణా నాయక్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీపీ కృష్ణా నాయక్ పిలుపునిచ్చారు. సర్వేంద్రియానం నయనం ప్రదానం అనే నినాదంతో తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో అందత్వాన్ని నివారించడానికి కృషి చేస్తుందని అన్నారు. కంటి వెలుగు కార్యక్రమం ఈనెల 18వ తేదీ నుండి జూన్ 30వరకు నిర్వాంచవలేనని తెలంగాణ ప్రభుత్వం ఆదేశించిన విషయాన్ని గుర్తు చేశారు. ఆరోగ్య తెలంగాణ నిర్మించడమే సీఎం కేసీఆర్ లక్ష్యమని అన్నారు. గ్రామాల్లోని నిరుపేద కుటుంబాల్లో ఆరోగ్యవంతమైన జీవితం కోసం కృషి చేస్తున్నమని అన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ఇర్ణయించిన తేదీ ప్రకారం కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకై ప్రజా ప్రతినిధులు, అధజకారులు సహకరించాలని అన్నారు. కంటి వెలుగు కార్యక్రమంలో గ్రామపంచాయితీ కార్యదర్శులు షామియానా, బల్లలు, కుర్చీలు, తాగునీరు, అందుబాటులో ఉంచి శిబిరాల్లో రోగుల సౌకర్యార్థం టాయిలెట్లు ఉండేలా చూసుకోవాలని అన్నారు. అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా సాధారణ పారిశుద్యం కూడా ఉండేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. కంటి వెలుగు కేంద్రాల వద్ద అవసరమైన గ్రామపంచాయితీ సిబ్బందిని నియమించి క్యూ నిర్వహణలో సహకరాం అందించాలని అన్నారు. కంటి వెలుగు శిబిర సమీకరణ కు గ్రామ పంచాయితీ సిబ్బంది ద్వారా కార్యక్రమాలకు సంబందించి ఖర్చు గ్రామ పంచాయితీ నిధుల నుండి పూరించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ భానుప్రకాష్, ఎంపీడీఓ విజయ్ కుమార్, ఎంపీఓ రాజు, సర్పంచులు ఎంపీటీసీలు, పంచాయితీ కార్యదర్శులు ప్రజా ప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



కంటి వెలుగు సర్వసభ సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ కృష్ణా నాయక్

## దేవాలయ నిర్మాణానికి విరాళం



**దేవరకద్ర జనవరి 10 ప్రభాతవార్త:** దేవరకద్రలోని రైల్వేస్టేషన్ బిసి కాలనిలో జరుతున్న శ్రీ ప్రసన్నాంజనేయస్వామి దేవస్థానం నిర్మాణ పనులకు మంగళవారం దివంగత గౌస్‌బాబా కుమారులు రూ.10వేల విరాళాన్ని అందజేశారు. ఇట్టి దేవస్థానం నిర్మాణపనులకు గత కొన్ని రోజులుగా చాలా మంది విరాళాలు ఇస్తున్నారు. అందులో భాగంగానే గౌస్‌బాబా కుమారులు ఈ విరాళాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు అరుణ సత్య నారాయణ, మాధవులు, అరవిందు, రాజ్‌కుమార్, అంజనే యులు, రాజు పాల్గొన్నారు.

## దేవరకద్ర వ్యవసాయ మార్కెట్‌ధరలు

**దేవరకద్ర, జనవరి10 ప్రభాతవార్త:** దేవరకద్ర వ్యవసాయ మార్కెట్ యార్డు కు మంగళవారం 29 కింటాళ్ళ కందులను రైతులు విక్రయానికి తీసుకవచ్చారు. అయితే కింటాల్ ఆముదాలకు అత్యధికంగా రూ.7052 ధర పలికింది. అలాగే అతి తక్కువగా రూ.6359 ధర పలికింది. అలాగే 10 ఆముదాలను రైతులు విక్రయానికి తీసుకవచ్చారు. కింటాల్ ఆముదాలకు అత్యధికంగా రూ.6482 ధర పలికింది. అతితక్కువగా రూ.6452 ధర పలికినట్లు మార్కెట్ అధికారులు తెలిపారు.

## ఘనంగా ఆటోయూనియన్ అధ్యక్షుడి జన్మదినోత్సవం



**దేవరకద్ర, జనవరి 10 ప్రభాతవార్త:** దేవరకద్రలో మంగళవారం శ్రీ వీరగురు ఆటోయూనియన్ మండల అధ్యక్షుడు కుర్వరాము జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా స్థానికి కొత్తబస్టాండు వద్ద ఆటో యూనియన్ అధ్వర ంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆటోయూనియన్ అధ్యక్షుడు కుర్వరాముకు కేక్ తినిపించి సన్మానించారు. ఆనందోత్సాహాల మధ్య ఆటోయూనియన్ సభ్యులు ఈ వేడుకను నిర్వహించారు. ఈ కార్యక్రమంలోమండల ఆటోయూనియన్ సభ్యులతో పాటు డ్రైవర్లు, తదితరులు పాల్గొన్నారు.

## రజక సంఘం కమిటీ ఎన్నిక



రజక సంఘం నూతన కమిటీకి నియామక పత్రం అందజేస్తున్న దృశ్యం

**వంగూరు, జనవరి 10, ప్రభాతవార్త:** వంగూరు మండలం జాజాల గ్రామంలో మేకల కృష్ణయ్య, అంకు సురేందర్‌ల ఆధ్వర్యంలో మంగళవారం రజక వృత్తి దారుల సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా భోగరాజు శివ, ప్రధాన కార్యదర్శిగా జంగయ్య, ఉపాధ్యక్షులుగా హుస్సేన్, వెంకటయ్య, జంగయ్య, మహిళా అధ్యక్షురాలుగా ఊషమ్మ, శాంతమ్మ, గౌరవ సలహాదారులుగా ఇబ్రహీం, సుల్తాన్, కోశాధికారిగా కృష్ణయ్య, సోషల్ మీడియా ఇన్‌చార్జిగా గోపాల్, సాయిబాబు, రాజులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో నాయకులు పాండు, జంగయ్య, శివ తదితరులు ఉన్నారు.

## రాష్ట్రంలో నియంత పాలనకు ప్రజలే చరమగీతం పాడాలి

### ●కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మాజీ అధికార ప్రతినిధి కేశం నాగరాజుగౌడ్



సమావేశంలో మాట్లాడుతున్న కేశం నాగరాజుగౌడ్

**అమరచింత, జనవరి 10 ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలో నియంతపాలన కొనసాగుతుందని రాబోయే ఎన్నికల్లో ప్రజలే నియంత పాలనకు చరమగీతం పాడాలనిరాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మాజీ అధికార ప్రతినిధి కేశం నాగరాజుగౌడ్ అన్నారు. మంగళవారం ఆత్మకూర్ మండల కేంద్రం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నారాయణపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి శ్రీహరి, మక్తల్ నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు ప్రశాంత్ రెడ్డి, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ఆయూబ్‌ఖాన్ కలిసి మాట్లాడుతూ రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర వల్ల దేశంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం వచ్చిందని, రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల మోసాలను ప్రతి కాంగ్రెస్ కార్యకర్త గ్రామాలకు వెళ్లి ప్రజలకు తెలపాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ మోసపూరిత హామీలపై రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి పాదయాత్ర మొదలవుతుందని పాదయాత్రను విజయ వంతం చేయాడానికి ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సైనికుల్లా పని చేసి పాదయాత్రను విజయవంతం చేయాలని ఆయన కోరారు. అలాగే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తామని అన్నారు. కార్యక్రమంలో మొగిలి గంగాధర గౌడ్, గణేష్ ముదిరాజ్, పరమేశ్వర్, శ్రీను, తదితరులు ఉన్నారు.

## సింగిరెడ్డి తారకమ్మ రాష్ట్రస్థాయి క్రికెట్ టోర్నమెంట్‌కు ఏర్పాట్లు పూర్తి



క్రికెట్ గ్రౌండ్‌ను పరిశీలిస్తున్న మున్సిపల్ వైస్ ఛైర్మన్ వాకిటి శ్రీధర్

**వనపర్తి టౌన్, జనవరి10 ప్రభాతవార్త:** వివేకానంద జయంతి సందర్బంగా యువజన ఉత్సవాల్లో భాగంగా సంక్రాంతి పండుగ సందర్బంగా సింగిరెడ్డి తారకమ్మ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుంది. ఈ టోర్నమెంట్ లో తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల జట్లు పాల్గొంటాయి మొదటి బహుమతి రూ.1.50లక్ష, రెండో బహుమతి రూ.75వేలు, మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్, మ్యాన్ ఆఫ్ ది సిరీస్ రెండు బహుమతులు కలిపి రూ.30వేలు, క్రీడాకారులకు భోజన వసతిని ఏర్పాటు చేయడం జరుగుతుందని వనపర్తి మున్సిపల్ వైస్ ఛైర్మెన్ వాకిటి శ్రీధర్ తెలిపారు. మంగళవారం శ్రీకృష్ణదేవరాయ పాలిటెక్నిక్ కాలేజ్ పిచ్ లో గ్రౌండ్ ను ఆయన పరిశీలించారు. ఆయన వెంట కౌన్సిలర్ బండారు కృష్ణ, పుట్టపాకుల మహేష్, డానియల్ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ సూర్యవంశ గిరి, హేమంత్, జీవి ప్రశాంత్, కోచ్ సురేష్ తదితరులు ఉన్నారు.

## మృతురాలి కుటుంబానికి పరామర్శ



**అచ్చంపేట, జనవరి10, ప్రభాతవార్త:** అచ్చంపేట నియోజకవర్గంలోని బుద్ద తాండకు చెందిన రామావత్ లాల్య అనే మహిళా రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలుసుకున్న అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మంగళవారం గ్రామానికి చేరు కొని మృతదేహనికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మృతురాలి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉండి ఆదుకుంటుందని ఆయన పేర్కొన్నారు.

## నేడు కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

**వంగూరు, జనవరి10, ప్రభాతవార్త:** వంగూరు మండల కేంద్రంలో బుధవారం లబ్ధిదారులకు మంజూరైన కళ్యాణలక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ రాజునాయక్ పేర్కొన్నారు. కళ్యాణలక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ప్రభుత్వ విఫ్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు పోతుగంటి రాములు హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. సకాలంలో లబ్ధిదారులను మంల పరిషత్ కార్యాలయ ఆవరణానికి తరలించే విధంగా సర్పంచ్‌లు, ప్రజా ప్రతినిధులు బాధ్యతలు తీసుకోవాలన్నారు.

## విద్యార్థులు పోటీ పరీక్షల్లో ప్రతిభ చాటాలి

### ●డీఐఈఓ జాకీర్ హుస్సేన్



విద్యార్థులతో మాట్లాడుతున్న డీఐఈఓ జాకీర్ హుస్సేన్

**ఖిల్లాఘణపురం, జనవరి 10 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యను అభ్యసించే విద్యార్థులు పోటీ పరీక్షల్లో ప్రతిభ చాటాలని డీఐఈఓ జాకీర్ హుస్సేన్ ఆకాంక్షించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం విద్యార్థులకు ఉచితంగా ఇస్తున్న ఎంసెట్ నీట్ ప్రవేశ పరీక్ష ప్రత్యేక శిక్షణా తరగతులను డీఐఈఓ జాకీర్ హుస్సేన్ పరిశీలించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమం తప్పకుండా నీట్ ఎంసెట్ ప్రత్యేక తరగతులకు హాజరుకావాలని అన్నారు. ప్రభుత్వం నిరుపేద విద్యార్థులకు ఉన్నతమైన విద్యను అందించాలనే లక్ష్యంతో ఎంసెట్ నీట్ ప్రత్యేక తరగుతులను కళాశాలలో నిర్వహిస్తూ విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొచ్చామని అన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో కార్పోరేట్ సంస్థలకు ధీటుగా విద్యను అందిస్తున్నామని అన్నారు. ప్రతి విద్యార్థి శ్రద్దగా చదివి ఉన్నతంగా ఎదగాలని ఆకాక్షించారు. కళాశాల స్థాయిలో రాబోయే రోజుల్లో నిర్వహించే వార్షిక పరీక్షలు ప్రాక్టికల్ పరీక్షలకు విద్యార్థులు సన్నధం కావాలని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సదా అవకాశాన్ని విద్యార్థులు వినియోగించుకోవాలని సూచించారు. ప్రభుత్వ కళాశాల విద్యార్థులు ఎంసెట్ నీట్‌పరీక్షల్లో ర్యాంకులు సాధించి పలువురికి ఆదర్శంగా నిలవాలని అన్నారు. ప్రతి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పోటీ పరీక్షలకు సంబందించి ప్రత్యేక తరగుతులు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రాధా, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## వార్డుల వారీగా కంటి వెలుగు కేంద్రాలను ఏర్పాటు చేయాలి



కంటి వెలుగు కార్యక్రమంపై చర్చిస్తున్న దృశ్యం

**వనపర్తి టౌన్, జనవరి 10 ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి కేసీఆర్ అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన కంటి వెలుగు కార్యక్రమం ఈ నెల 18వ తేదీన ప్రారంభం కావడం జరుగుతుందని మున్సిపల్ ఛైర్మెన్ గట్టు యాదవ్ తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ వార్డుల వారీగా కంటి వెలుగు కేంద్రాలను ఏర్పాటుచేయాలని కేంద్రాలనుకౌన్సిలర్లే సూచించాలని తెలిపారు. ఒక్కొక్క వార్డులో 10రోజుల చొప్పున కంటి వెలుగు కార్యక్రమం జరుగుతుందని దృష్టి లోపం ఉన్న వాళ్లను గుర్తించి కంటి వెలుగు కేంద్రాలకు తరలించే బాధ్యత మున్సిపల్ కౌన్సిలర్లు, ఆర్పీలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ విక్రం సింహారెడ్డి, కౌన్సిలర్‌కాగితాల లక్ష్మీనారాయణ, పెండెం నాగన్న యాదవ్, నారాయణ, జంపన్న, గోపాల్ యాదవ్, రహీం, తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాలలో విద్యార్థులకు రక్తనమూనా పరీక్షలు



రక్త నమూనా పరీక్షలను నిర్వహిస్తున్న కళాశాల అధ్యాపకులు

**శ్రీరంగాపురం, జనవరి 10 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో శ్రీరంగాపురం సేవా భారతి ట్రస్ట్ వారి సహకారంతో కళాశాల విద్యార్థులకు బ్లడ్ గ్రూప్ పరీక్షలు నిర్వహించడం జరిగింది. కళాశాల ప్రధానాచార్యులు బి.అరుణ్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో బ్లడ్ గ్రూపింగ్ రక్తదానం ఆవశ్యకత గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. రక్తదానం అనేది చాలా ముఖ్యమైనదని, రక్తదానం వల్ల ఆపదలో ఉన్న వారి ప్రాణాలు కాపాడవచ్చునని విద్యార్థులకు తెలిపారు. సేవా భారతి ట్రస్ట్ కన్వీనర్ నవీన్ గౌడ్ రక్తదానం వల్ల ఆరోగ్యానికి ఎటువంటి అపాయము కలగదని, అత్యవసరమైన సమయంలో రక్తదానం వల్ల ఇతరుల ప్రాణాలు కాపాడవచ్చునని విద్యార్ధులకు సూచించారు. ఈకార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రాం ఆఫీసర్ సి.వెంకటకృష్ణ, అధ్యాపకులు కురుమూర్తి, గోపాల్, శ్రీధర్, సదయ్య, ఆశాజ్యోతి, కృష్ణమూర్తి, శ్రీనివాసులు, శ్రీనివాస్, శ్రీదేవి, కృష్ణవేణి, సీనియర్ అసిస్టెంట్ సైదున్ని సాబేగం పాల్గొన్నారు.

## దేవాలయ నిర్మాణ పనుల పరిశీలన



దేవాలయ నిర్మాణపనులను పరిశీలిస్తున్న ప్రశాంత్‌రెడ్డి

**దేవరకద్ర జనవరి 10 ప్రభాతవార్త:** దేవరకద్రలోని రైల్వేస్టేషన్ బిసి కాలనిలో జరుతున్న శ్రీ ప్రసన్నాంజనేయస్వామి దేవస్థానం నిర్మాణపనులను మంగళవారం టీపీసీసీ ఆర్గనైజింగ్ కార్యదర్శి కొండ ప్రశాంత్‌రెడ్డి పరిశీలించారు. గత కొన్ని రోజులుగా ఈ దేవస్థానం నిర్మాణపనులు ముమ్మరంగా జరుగు తున్నాయి. ఈ విషయం తెలుసుకొన్న ప్రశాంత్‌రెడ్డి రైల్వేస్టేషన్ బిసి కాలనికి వచ్చి అట్టి దేవస్థానం నిర్మాణపనులను పరిశీలించి పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు అరుణ సత్యనారాయణ, మాధవులు, అరవిందు, రాజ్‌కుమార్, అంజనేయులు, రాజు తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం

**రాజాపూర్, జనవరి 10 ప్రభాతవార్త:** మండలంలోని ఖానాపూర్ గ్రామానికి చెందిన బాంద్ర ఆగమయ్య (75) అకస్మాత్తుగా మరణించారు. వారి మృతికి సంతాపం తెలిపిన బిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యురెడ్డి అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు రూ. 5 వేలు యువసేనసభ్యుల ద్వారా అందజేశారు. కార్యక్రమంలో వెంకట్‌రెడ్డి, ముస్తఫా, బ్యాగరి శేఖర్, రామలింగం, వెంకటయ్య, రమేష్, శివప్ప, చెన్నయ్య, రాజేందర్‌రెడ్డి, రమేష్, లింగం, నర్సింలు, నర్సయ్య, జంగయ్య, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## భక్తి శ్రద్ధలతో శివదీక్షలు



చింతలహనుమాన్ ఆలయంలో శివస్వాములు

**వనపర్తి టౌన్, జనవరి 10ప్రభాతవార్త:** మహాశివరాత్రి పర్వదిన మహోత్సవాన్ని పురస్కరించుకొని వనపర్తి జిల్లా కేంద్రంలోని చింతల హనుమాన్ ఆలయంలో ఎంతో భక్తి శ్రద్దలతో శివమాల దీక్షలు జరుగుతున్నాయి. ఫిబ్రవతి 18వరకు దీక్షలు కొనసాగుతున్నట్లు గురుస్వామి ధర్మ యాదవ్ తెలిపారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ శివ దీక్ష చేపడుతున్న స్వాములకు నిత్యం అన్నదాన కార్యక్రమం కొనసాగుతుందని అన్నారు. శివ దీక్ష నియమనిష్టలుగా ఉదయం 4గంటలకు సంధ్య స్నానం ఆచరించి, 5గంటల నుండి 8గంటల వరకు అభిషేకం, మహారుద్రాభిషేకం, భజన కార్యక్రమంఉంటుందని మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం సాయంత్రం 6గంటల నుండి 8గంటల వరకు అభిషేకం అష్టోత్రము, శరణఘోష, ఎంతో భక్తి శ్రద్దలతో శివయ్య పూజలు, స్మరణ కార్యక్రమాల్లో నిమగ్నమై శివదీక్షలు కొనసాగుతున్నాయని ప్రతి ఏడాది వనపర్తిలోని చింతలహనుమాన్ శివ దీక్ష సేవా సమితి ఆధ్వర్యంలో నిత్య అన్నదాన కార్యక్రమాలు కొనసాగుతున్నాయని, ఈ అన్నదాన కార్యక్రమంలో పుర ప్రముఖులు పాలుపంచుకొని దీక్ష స్వాములను సహకరించి శివానుగ్రహం పొందాలని ఈ సందర్బంగా ధర్మ యాదవ్ కోరారు. కార్యక్రమంలో గురుస్వాములు, బాలస్వామి, గోకం శాంతయ్య, అంజి, మురళి స్వామి, మల్లి రెడ్డి, భాను, అశ్విని శివ, శివదీక్ష స్వాములు తదితరులు పాల్గొన్నారు.

### టీఎస్‌యుటీఎఫ్ రాష్ట్ర మహాసభల పోస్టర్ విడుదల

**అమరచింత, జనవరి 10 ప్రభాతవార్త:** ఈనెల 13,14న రంగారెడ్డి జిల్లా మన్నెగూడలో టీఎస్ యూటీఎఫ్ 5వ రాష్ట్ర మహాసభల పోస్టర్ అమరచింత మున్సిపల్ కేంద్రంలో జిల్లా ప్రజాపరిషత్ పాఠశాల ఆవరణలో టీఎస్ యూటీఎఫ్ పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్బంగా టీఎస్‌యూటీఎఫ్ మండల కార్యదర్శి రాము మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతుందని అలాగే పాత పెన్షన్ విధానం అమలు చేయాలని ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలు చర్చించడానికి ఈ మహాసభ జరుగుతున్నాయని ఈ మహాసభలకు ఉపాధ్యాయులు భారీగా హాజరుకావాలి ఆయన ఉపాధ్యాయులను కోరారు. బాల్‌రాం, కవిత వీరితో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బెల్లం అమ్మడానికి అనుమతి ఇవ్వండి

**వనపర్తి టౌన్, జనవరి 10 ప్రభాతవార్త:** వనపర్తి పట్టణంలో శ్రీవాసవి సేవా సమితి ఆధ్వర్యంలో పండుగలు, ఇతర శుభకార్యాల సందర్బంగా ప్రజ లకు రూ.50 లకే కిలో బెల్లం పంపిణీ చేస్తామని శ్రీవాసవిసేవ సమితి జాతీయ అధ్యక్షులు పూరీ సురేష్ శెట్టి జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష కు ఇచ్చిన వినతిపత్రంలో తెలిపారు. వనపర్తిలో బెల్లం ఇవ్వడానికి సహకరించాలని ఆయన అధికారులను, నిజాయితీపరులను కోరారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ వనపర్తి పట్టణ ప్రజలకు సనమైన ధరలకు తెల్ల బెల్లం అందించడానికి వాసవి సేవా సమితి ముందుకు వచ్చిందని ఆయన తెలిపారు. తెల్ల బెల్లం అమ్మడానికి వర్తక సంఘానికి అనుమతి ఇవ్వరాదని జిల్లా బీజేపీ నాయకులు ఏర్పుల జ్ఞానేశ్వర్ యాదవ్, వెంట్రామిరెడ్డి, బాలయ్య జిల్లా కలెక్టర్ ను, ఎక్సైజ్ కమీషనర్ ను కోరారు. గతంలో వర్తక సంఘానికి బెల్లం అమ్మకాలు నిర్వహించడానికి అనుమతులు ఇచ్చిన అధికారులపై లోకాయుక్తకు, మానవహక్కుల సంఘానికి ఫిర్యాదు చేస్తామని తెలిపారు. గతంలో అధికారులకు తెలిపిన పట్టించుకోలేదని బాలయ్య విమర్శించారు.

## మానవసేవే మాధవసేవ

**వనపర్తి టౌన్, జనవరి 10 ప్రభాతవార్త:** శ్రీకల్కి అమ్మ భగవాన్ల అందిమ ధ్యేయం మానవులకు ముక్తిని ప్రసాదించడం. ముక్తి అనగా దు:ఖ రహిత స్థితి అది అత్యున్నతయైన ఆనంద స్థితి ఆముక్తిని స్థితిని పొందడానికి సులవైన మార్గం సేవా అని తన బోధనల ద్వారా వివరించారు. మానవసేవే మాధవసేవ మానవునికి గనుక సేవ చేస్తే అది తనలోని భగవంతునికి సేవ చేసినట్టే. ఈ మార్గన్ని అనుసరించి మంగళవారం పీఎస్ పబ్లిక్ స్కూల్ లో, వనపర్తిలో 130మంది పిల్లలతో అమ్మ భగవాన్ శిష్యురాలైన అనుపమ దాసాజీమాట్లాడుతూ తల్లిదండ్రులనుగౌరవించాలని లక్ష్యాన్ని పెంపొందించుకోవాలని, దైవానుగ్రహం కోసం ఎలా ప్రార్ధన చేయాలో నేర్పించారు. తరువాత స్కూల్ పిల్లలకు స్కూల్ బ్యాగుల, నోటు పుస్తకాలు, పెన్నులు, బిస్కెట్లు, చాక్లెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమాన్ని దాదాపు 15మంది అమ్మ భగవాన్ భక్తులు, సేవకులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీకల్కి అమ్మభగవాన్ శిష్యులుసాయిరాం, బి.నిర్మల, పి.కరుణ, ఉమా దేవి, లక్ష్మీ ,సుశా, సువర్ణ, పి.లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

**మల్దకల్, జనవరి 10 ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల పరిధిలోని శేషంపల్లి గ్రామ స్టేజీ దగ్గర రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం అయిజ మండలానికి చెందిన బైక్ మెకానిక్ షరీఫ్ గద్వాల పని ముగించుకుని అయిజ మండలానికి తిరిగి వెళ్తున్న సమయంలో శేషంపల్లి స్టేజీ దగ్గర బైక్ అదుపుతప్పి కిందపడి మరణించినట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ విషయం తెలిసిన వెంటనే గ్రామస్తులు మల్దకల్ స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇచ్చారు.

## దేశకి నేత కేసీఆర్..

**అడ్డాకుల, జనవరి 10 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ భారతదేశ ప్రధాన మంత్రి కావాలని గద్వాల జిల్లా నుండి హైదరాబాద్ ప్రగతి భవనం వరకు పాదయాత్ర నిర్వహిస్తున్న రిటైర్డ్ సీఆర్ఎఫ్ కానిస్టేబుల్ ఆనంద్ ను మంగళవారం అడ్డాకుల మండల బీఆర్ఎస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు జితేందర్‌రెడ్డి, ఎంపీటీసీ రంగన్నగౌడ్, మండల కోఆప్షన్ ఖాజా గోరి, దేవేందర్ రెడ్డి కార్యకర్తల ఆధ్వర్యంలో స్వాగతం పలికారు.



## చికిత్స పొందుతున్న వారిని పరామర్శించిన అలంపూర్ బిఆర్ఎస్ యువజన నాయకులు



**గద్వాల టౌన్, జనవరి10 ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలోని ఉండవెల్లి మండల పరిధిలోని బొంకూర్ గ్రామానికి చెందిన దేవన్న అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకుని, అయిజ మండల పరిధిలోని కేశవరం గ్రామానికి చెందిన వజ్రమ్మ అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకుని కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి పరామర్శించి అక్కడి వైద్యులతో మాట్లాడి మెరుగైన చికిత్స అందించాలని కోరారు.

## పుట్టపల్లిలో గడ్డివాములు దగ్ధం

**దేవరకద్ర జనవరి 10 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలం పుట్టపల్లిలో మంగళవారం గడ్డివాములకు నిప్పంటుకొని దగ్దమయ్యాయి. వివరాలు ఈ విదంగా ఉన్నాయి. గ్రామానికి చెందిన గొల్లగోవిందు అనే రైతు గ్రామంలో తమ పశువులకోసం దాదాపు 5 గడ్డివాములను నిల్వ ఉంచారు. అయితే ప్రమాదవశాత్తు అట్టి గడ్డివాములకు నిప్పంటుకొంది. దీంతో గ్రామస్తులు మంటలను ఆర్పడానికి ప్రయత్నించినా లాభం లేకుండా పోయింది. అప్పటికే గడ్డివాములు పూర్తిగా దగ్ధమయ్యాయి. ఈ ప్రమాదంలో దాదాపు రూ.50 వేల నష్టం వాటిల్లినట్టు బాదితుడు తెలిపారు.

## అభివృద్ధి పనులకు భూమిపూజ



అభివృద్ధి పనులకు భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే

**రాజాపూర్, జనవరి 10 ప్రభాతవార్త :** జడ్చర్ల మండలం కొడుగల్ గ్రామంలో ఎంపి శ్రీనివాస రెడ్డితో కలిసి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పర్యటించారు. గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ముందుగా గ్రామంలోని పలు వాడల్లో నూతన సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. అలాగే నూతన మహిళ సంఘ భవనం, ఎస్సీ కమ్యూనిటీ హాల్, కంపౌండ్‌వాల్, అంగన్‌వాడి సెంటర్ కంపౌండ్ వాల్ నిర్మాణాలకు భూమిపూజ చేశారు. అనంతరం జిల్లా పరిషత్ పాఠశాల కొడుగల్ ఆవరణలో బిగ్ హెల్ప్ ఫర్ ఎడ్యుకేషన్ వారి సౌజన్యంతో నియోజకవర్గస్థాయి 10వ తరగతి విద్యార్థుల క్విజ్ పోటీలను స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించి, పిల్లలతో ముచ్చటించారు. తదుపరి పలు సంఘాల నూతన సంవత్సర డైరీలు, క్యాలెండర్‌లను ఆవిష్కరించారు.

## క్రీడా ప్రాంగణాలను వాడుకలోకి తీసుకురండి

**శ్రీరంగాపురం, జనవరి 10 ప్రభాతవార్త:** క్రీడాప్రాంగణాలను వాడుకలోకి తీసుకురావాలని మండల ఎంపీడీఓ ప్రసన్న కుమారీ, తహసిల్దార్ అబ్రహం లింకన్ కు మంగళవారం గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించినటువంటి క్రీడాప్రాంగణాలు మండలంలో పేరుకే పరిమితమయ్యాయని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ఖర్చుతో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేసింది కానీ ఆ క్రీడా ప్రాంగణాలను పూర్తి స్థాయిలో వాడుకలోకి తీసుకురావాలని కొంత మంది ఆకతాయి క్రీడా ప్రాంగణాలను ఇష్టానుసారంగా మద్యం సేవించడానికి అడ్డాగా, అసభ్య కార్యకలాపాలకు ఉపయోగించుకోవడం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారులకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు బి.గోవిందు, మద్దిలేటి యాదవ్, జె.ఆశన్న,పురుషోత్తం యాదవ్, సోప్పరి రమేష్, ఈశ్వర్, నవీన్, చందు పాల్గొన్నారు.

## 2కె రన్‌లో పాల్గొన్న స్థానిక ఎస్ఐ

**అడ్డాకుల, జనవరి 10 ప్రభాతవార్త:** జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా అడ్డాకుల మండల కేంద్రంలోని గ్రామీణ క్రీడాప్రాంగణంలో ఉదయం 7గంటలకు స్థానిక ఉస్ఐ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో 2కె రన్ నిర్వహించారు. అడ్డాకుల గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రాయాల యువతీ, యువకులు, మార్షల్ ఆర్ట్స్ థాయికాండో పిల్లలతో స్వయంగా 2కె రన్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ యువకులు దినోత్సవ సందర్భంగా యువకులను దృష్టిలో ఉంచుకొని ఉదయాన్నే 2కె రన్ నిర్వహించడం జరిగిందని అన్నారు. యువకులు రెండు కీమీ రన్నింగ్ చేసి లక్ష్యాన్ని చేదించారు. ఈ రెండు కీమీ రన్నింగ్ లక్ష్యాన్ని చేరుకునేందుకు ఎంతో ప్రయాసపడ్డారు. అందుకే మన జీవితంలో లక్ష్యాన్ని చేదించాలంటే ఒడిదుడుకులు ఉంటాయని యువకులు వాటిని దాటుకుంటూమీరు వ్యక్తిగతంగా నిర్ణయించుకున్న లక్ష్యాలను చేధించి చేరుకునేంతవరకు గమ్యాన్ని ముందు ఉంచుకొని యువకులు ముందుకు సాగాలని తెలిపారు. అదే విధంగా రేపు వాలీబాల్ పోటీలను నిర్వహిస్తున్నమని ఆసక్తి గల వాలీబాల్ క్రీడాకారులు, యువకులు పాల్గొనాలని అన్నారు. యువకుల కోరిక మేరకు కబడ్డీ పోటీలను కూడా నిర్వహించేందుకు కృషి చేస్తామని అన్నారు. కార్యక్రమంలో స్థానిక కానిస్టేబుల్స్, యువకులు సుందర్, దశరథ్, ప్రేమ్, నరేష్, చంద్రకాంత్, రవి, కౌశిక్, దయాకర్, నాగవర్ధన్, రాజు, థాయికాండో మార్షల్ ఆర్ట్స్ విద్యార్థులు, కబడ్డీ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయి కబడ్డీ విజేత అన్నారం

**వనపర్తి ప్రతినిధి(పాన్‌గల్), జనవరి 10 ప్రభాతవార్త:** నేషనల్ యూత్ డే సందర్భంగా పాన్‌గల్ మండల పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి కబడ్డీ పోటీలలో అన్నారం గ్రామం విజేతగా నిలిచింది. మంగళవారం ఎంపీపీ మామిళ్లపల్లి శ్రీధర్ రెడ్డి పోటీలను ప్రారంభించారు. జిల్లా ఎస్పీ అపూర్వరావు ఆదేశానుసారం ఎస్ఐ నాగన్న ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కబడ్డీ పోటీలలో ఆరుజట్లు పాల్గొనగా మొదటి బహుమతి అన్నారం కైవసం చేసుకోగా ద్వితీయ బహుమతి కిష్టాపూర్ తాండా కైవసం చేసుకుంది. ఈ పోటీల ముగింపు సభకు ఎంపీపీ హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ శ్రీధర్ రెడ్డి, స్థానిక ఎస్ఐ నాగన్నలు మాట్లాడుతూ యువతకు క్రీడలు దేహదారుఢ్యాన్ని పెంపొంస్తాయని, మానసిక ఉల్లాసాన్ని కూడా కలిగిస్తాయని అన్నారు. మండల స్థాయి పోటీలలో సత్తాచాటిన క్రీడాకారులకు పై స్థాయిలో అవకశాలు లభిస్తాయని యువత తమ నైపుణ్యాన్ని చాటుకోవడం పై దృష్టి సారించాలని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ గోపాల్‌రెడ్డి, ఎంపీటీసీ హైమావతి, చిక్కెపల్లి సర్పంచ్ బాలస్వామి, టీఆర్ఎస్ ఎస్టీ సెల్ జిల్లా నాయకులుచంద్రశేఖర్ నాయక్, ఫిజికల్ డైరెక్టర్ సుధీర్ రెడ్డి తో పాఠశాల హెచ్ఎం విష్ణువర్ధన్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం, పోలీసు సిబ్బంది మండల, గ్రామ స్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ హిందీ భాష దినోత్సవం

**లింగాల, జనవరి 10 ప్రభాతవార్త:** సమాజంలో అన్ని వర్గాలలో హిందీ భాషపై ప్రాముఖ్యత పెరిగిందని హిందీ ఉపాధ్యాయులు నిరంజన్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హిందీభాష దినోత్సవం ఘనంగా నిర్వహించారు. అంతర్జాతీయ హిందీభాష దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు క్విజ్‌పోటీలు, ఆటల పోటీలు, పాటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శేఖర్, హిందీ ఉపాధ్యాయులు రహిమా, అష్రఫ్, ఉపాధ్యాయులు శ్రీనివాసులు, అరవింద్, కటకం వెంకట్‌రాజు, పురుషోతతనం, జంగయ్య, నిర్మల, సునతమ్మ, పిడి స్వరూప, పరశురామ్, చాంప్లి, రవికుమార్, అహ్మద్‌లు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు వరం ఫిజియోథెరపి క్యాంపులు

**గండీడ్, జనవరి 10 ప్రభాతవార్త:** ప్రభుత్వం మారుమూల ప్రాంతాల్లో దివ్యాంగ విద్యార్థులకు పిజియోథెరపి క్యాంపులు నిర్వహించడం గొప్ప వరమని ఎఎంఓ వెంకట్రామిరెడ్డి, సిఎంఓ బాలుయాదవ్ అన్నారు. మంగళవారం గండీడ్ మండల వనరుల కేంద్రంలో నిర్వహిస్తున్న పిజియోథెరపి క్యాంపును పరిశీలించి దివ్యాంగుల దివ్యాంగుల తల్లిదండ్రులతో మాట్లాడారు. శారీరక,మానసిక, మస్తిష్క, పక్షవాతం ఉన్న పిల్లలు క్రమం తప్పకుండా క్యాంపుకు హాజరు కావాలని సూచించారు. ఫిజియో థెరపి ద్వారా వైకల్యాన్ని నయం చేయవచ్చని తెలిపారు. అలాగే ఇప్పటిదాకా క్యాంపుకు రాలేని దివ్యాంగులు కూడా హాజరయ్యేలా చూడాలని సూచించారు. కార్యక్రమంలో ఫిజియోథెరపిస్టు డా. రాధిక, ఐఈఆర్‌పి సునిల్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వైభవంగా అయ్యప్పస్వాముల ఇరుముడి కార్యక్రమం

**రాజాపూర్, జనవరి 10 ప్రభాతవార్త:** మండల పరిధిలోని రంగారెడ్డిగూడ గ్రామంలో గల ఆంజనేయస్వామి దేవాలయ ప్రాంగణంలో మంగళవారం ఉదయం అయ్యప్పమాల ధరించిన స్వాముల ఇరుముడి కార్యక్రమం వైభవంగా జరిగింది. రంగారెడ్డిగూడ పరిసర గ్రామాలకు చెందిన అయ్యప్ప స్వాములు ఇరుముళ్లతో శబరిమల యాత్రకు బయల్దేరారు. ఈ మహాపడిపూజ, ఇరుముడి కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నేత జనుంపల్లి అనిరుధ్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయంలో గురుస్వాములు తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. అయ్యప్ప స్వాములు భక్తి శ్రద్ధలతో ఇరుముళ్ల కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ఆలయంలో స్వాముల ఆటపాటలు పలువురిని ఆకట్టుకున్నాయి. శబరిమల యాత్ర సందర్భంగా స్వాముల కుటుంబ సభ్యులు,బంధువులు ఆలయానికి పెద్ద ఎత్తున తరలి రావడంతో ఆలయం కిక్కిరిసిపోయింది. మరోవైపుఅయ్యప్పస్వాముల సేవలో పలువురురాజకీయ పార్టీల నాయకులు తదితరులు హాజరయ్యారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో మండలంలోని పలు గ్రామాలకు చెందిన అయ్యప్ప భక్తులు, పలు పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## పాదయాత్ర యువకులను అభినందించిన ఎంపి, ఎమ్మెల్యే

**ఇటిక్యాల, జనవరి 10 ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి కెసిఆర్ దేశ ప్రధాని కావాలని ఆకాంక్షిస్తూ వెంకటాపురం గ్రామం నుండి ప్రగతి భవన్‌కు పాదయాత్ర చేపట్టిన ప్రసాద్ మిత్ర బృందాన్ని మంగళవారం అలంపూర్ చౌరస్తాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నాగర్‌కర్నూల్ ఎంపి రాములు, అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహాం వారిని సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, బారాసా పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## నేడు వట్టెం సయ్యద్ రుస్తుం అలీషా ఉర్సు

**బిజినేపల్లి, జనవరి 10 ప్రభాతవార్త:** శ్రీ చిష్తి, మీర్జాయి జలందరి అమీరి ॥రహ॥, 20వ వార్షిక ఫాతిహా రాబియాబీ సాహెబాల 4వ ఉర్సె షరీఫ్ బుధవారం రాత్రి నిర్వహించనున్నట్లు ట్రస్టు సభ్యుడు మహ్మద్ రుసుం అలీషా చిష్టీ మిర్జాయి మంగళవారం పేర్కొన్నారు. మండలంలోని వట్టెం గ్రామంలోని సజ్జద నషీన్ దర్గాలో జనవరి 11న గంధోత్సవం, 12న దీపారాధన, 13న ఖత్మ ఖురాణ్ అనగా ఖురాన్ పఠనం నిర్వహించనున్నట్లు భక్తులు అధికసంఖ్యలో సకాలంలో పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేసి తీర్థ ప్రసాదాలు గైకొని స్వామి కృపకు పాత్రులు కావాలని కోరారు.

## పద్మశాలి మహిళా సంఘం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



**అచ్చంపేట, జనవరి 10 ప్రభాతవార్త :** భక్త మార్కండేయ పద్మశాలి మహిళా సంఘం ఆధ్వర్యంలో సంక్రాంతి పండగ సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీలలో పద్మశాలి మహిళలు పాల్గొన్నారు. ఇందులో ప్రథమ బహుమతి విజేతగా పులిజాల సుజాత, ద్వితీయబహుమతి వేషాల భార్గవి, తృతీయ బహమతి విజేతగా కుకుడాల లావణ్యలు గెలుపొందారు. కార్యక్రమంలో అధ్యక్షురాలు శకుం తల, న్యాయ నిర్ణేతలుగా వజ్రమ్మ టీచర్, శోభ టీచర్, సుచరిత టీచర్‌లు వ్యవహరించారు. పోటీలలో గెలుపొందిన వారికి పద్మశాలి మహిళా సంఘం ఆధ్వర్యంలో బహుమతులు ప్రధానం చేశారు.

# లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ



లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేస్తున్న ఎంపి, ఎమ్మెల్యే

**నవాబ్‌పేట, జనవరి 10 ప్రభాతవార్త:** మండల పరిషత్ సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమంలో మండల పరిధిలోని పలు గ్రామాలకు చెందిన (94) మంది లబ్దిదారులకు సుమారు కోటి రూపాయల విలువైన కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఎంపి ఎం. శ్రీనివాస్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పంపిణీ చేశారు. అలాగే మండలంలోని (14) మందికి సీఎం సహాయనిధి నుండి మంజూరు చేయించిన రూ. 10.50 లక్షల విలువైన సిఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. అంతకు ముందు దొడ్డిపల్లి, యన్మన్‌గండ్ల గ్రామాల్లో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. యన్మన్‌గండ్లలో నూతనంగా నిర్మించబోయే వెల్‌నెస్ సెంటర్, నవాబ్‌పేట కెజిబివి పాఠశాలలో రూ.10 లక్షలతో నిర్మించబోయే స్కూల్ కంపౌండ్ వాల్‌కు శంకుస్థాపన చేశారు. నవాబ్‌పేట మండల పరిధిలోని కొల్లూరు గ్రామానికి చెందిన నాగా నర్సింహులు ఎఎంసి డైరెక్టర్ గత కొన్ని రోజుల క్రితం ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మరణించగా వారి సతీమణి నాగా పద్మమ్మకు బిఆర్ఎస్ పార్టీ నుండి మంజూరైన రూ.2 లక్షల చెక్కును ఎంపి శ్రీనివాస్‌రెడ్డితో ఎమ్మెల్యే అందజేశారు.



స్కూల్ కంపౌండ్ వాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న దృశ్యం

## పిఆర్‌టియుటిఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ



**గండీడ్, జనవరి 10 ప్రభాతవార్త :** ఉపాధ్యాయుల సమస్యలు సాధించే దిశగా ప్రభుత్వం ఉందని త్వరలో ఉపాధ్యాయుల ప్రమోషన్లు ఉంటాయని పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేశ్వర్‌రెడ్డి అన్నారు. పిఆర్‌టియు టిఎస్ 2023 గండీడ్ మండల శాఖ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో అన్నారు. అదేవిధంగా పిఆర్‌టియు టిఎస్ ఎమ్మెల్సీ అధికార అభ్యర్థి గుర్రం చెన్న కేశవరెడ్డి గెలుపుకు సహకరిస్తానని మాట ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో మండలశాఖ అధ్యక్షులు రాజేందర్‌రెడ్డి, పిఆర్‌టియు టిఎస్ సీనియర్ నాయకులు రవిందర్‌రెడ్డి, పిఆర్‌టియు టిఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు జిహెచ్ఎం శంకరయ్య, జిహెచ్ఎం మధుశాలిని, స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాంరెడ్డి, పిఆర్‌టియు టిఎస్ రాష్ట్ర, జిల్లా, మండల కార్యవర్గ సభ్యులు, పిఆర్‌టియు టిఎస్ ప్రాథమిక సభ్యులు భారీ సంఖ్యలో హాజరయ్యారు.

# సర్పంచ్‌ల జీవితాలతో చెలగాటమాడుతున్న రాష్ట్ర ప్రభుత్వం

● గ్రామ పంచాయతీలకు బకాయి నిధులను విడుదల చేయకపోతే ప్రగతిభవన్ ముట్టడిస్తాం: బహుజన సమాజ్‌వాది పార్టీ జడ్చర్ల నియోజకవర్గ ఇంఛార్జి ఎడ్ల బాలవర్ధన్‌గౌడ్

**రాజాపూర్, జనవరి 10 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం, నిధులు స్టేట్ ఫైనాన్స్ నిధులను, సకాలంలో గ్రామ పంచాయతీలకు విడుదల చేయకపోవడం వల్ల, గ్రామ సర్పంచ్‌లు అప్పులు చేసి మరి గ్రామ పంచాయతీలో పార్కులు, స్మశాన వాటికలు, నిర్మాణం పూర్తిచేసి, నిధులు విడుదలైతే అప్పులు తీరుద్దామని, ఎదురు చూస్తున్నారని అన్నారు. అప్పుల వాళ్ల ఒత్తిడికి తట్టుకోలేక రాష్ట్రంలో కొందరు సర్పంచ్‌లు మరణించడం, బాధాకరమని, ముమ్మాటికి ప్రభుత్వ హత్యలేనని సర్పంచ్‌ల మరణానికి కారణమైన రాష్ట్ర ప్రభుత్వం, మరణించిన సర్పంచ్‌ల కుటుంబాలకు కోటి రూపాయల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం, స్టేట్ ఫైనాన్స్ నిధులు దాదాపు 35 వేల కోట్ల రూపాయలను గ్రామ పంచాయతీలకు విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేస్తూ, ఎన్నుకున్న ప్రజల్లో సర్పంచ్‌లను దోషులుగా నిలబెడతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే, గ్రామ పంచాయతీల బకాయిలను విడుదల చేసి, గ్రామీణ అభివృద్ధికి తోడ్పడాలని, లేని ఎడల ప్రగతి భవన్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు బూరుగుపల్లి కృష్ణ యాదవ్, భాగీ కృష్ణయ్య, లీడర్ శ్రీను, గంగాపూర్ భీమరాజు, శాగంటి రఘు, శివ తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్టుల సంక్షేమానికే ప్రథమ ప్రాధాన్యం

● ఇళ్ల స్థలాలు..జర్నలిస్టు భవన్ త్వరితగతిన పూర్తి చేసుకుందాం: టీడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా అధ్యక్షులు మధుగౌడ్



సమావేశంలో మాట్లాడుతున్న టీడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు మధు గౌడ్

**వనపర్తి టౌన్, జనవరి10 ప్రభాతవార్త:** జర్నలిస్టుల సంక్షేమానికే టీయూడబ్ల్యూజే (ఐజేయూ) యూనియన్ మొదటి ప్రాధాన్యత ఇస్తుందని టీయూడబ్ల్యూజే ఐజేయూ జిల్లా అధ్యక్షుడు మధు గౌడ్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని జడ్పీ కార్యాలయంలో యూనియన్ పట్టణ అధ్యక్షులు లక్ష్మణ్ అధ్యక్షతన జర్నలిస్టుల ముఖ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వార్థ ప్రయోజనాల కోసం యూనియన్ వాడుకోమని ఎల్లప్పుడు జర్నలిస్టుల సంక్షేమం కోసం కృషి చేస్తుందని అన్నారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు, జర్నలిస్టుల భవన్ త్వరితగతిన పూర్తి చేయడం జరుగుతుందని, అవసరమైతే మన హక్కులకోసం పోరాటం చేయడానికైనా వెనకాడబోమని పేర్కొన్నారు. జర్నలిస్టుల భవన్ కోసం స్థల సేకరణ చేసిందని, మొదట మన యూనియన్ అని మంత్రి నిరంజన్‌రెడ్డి ఏ యొక్క యూనియన్ కు సంబందించిన వ్యక్తి కాదని జర్నలిస్టులందరి కోసం పని చేసే వ్యక్తి అని కొనియాడారు. త్వరలో జర్నలిస్టులు ఇండ్ల సంథలాలు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పరిష్కారానికి యూనియన్ కృసి చేస్తేందని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా ప్రదాన కార్యదర్శి మాధవరావు, జాతీయ కౌన్సిల్ సభ్యులు నోముల రవీందర్‌రెడ్డి, ప్రశాంత్, స్టేట కౌన్సిల్ సభ్యులు బోలమోని రమేష్, ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు కొండన్న యాదవ్, మాజీ జాతీయకౌన్సిల్ సభ్యులు మల్యాల బాలస్వామి, సీనియర్ పాత్రికేయులు పోర్ణరెడ్డి, ఊశన్న, రాజు, కృష్ణయ్య, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు నవీన్, కార్యదర్శి శివకుమార్, పట్టణ అధ్యక్షులు బొడ్డుపల్లి లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి డి.మణ్యం, కోశాధికారి ఆంజనేయులు, మాజీ పట్టణ అధ్యక్షులు రవికాంత్, జిల్లా కార్యదర్శి భాస్కర్, హెజికేషన్ కన్వీనర్ కుమార్, హెల్త్ కన్వీనర్ దినేష్, జర్నలిస్టులు తిరుపతయ్య, మోహన్, అంజి, తరుణ్, సురేష్, పటేల్, వేణు, విష్ణు, ప్రవీణ్, ఫోటో గ్రాఫర్‌బాలరాజు, మహేష్ సింగ్, ముంత రవి, రామకృష్ణ రెడ్డి ఇతర జర్నలిస్ట్ లు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

**ఖిల్లాఘణపురం, జనవరి 10 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని మినిస్టేడియంలో జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా మంగళవారం మండల పోలీస్ శాఖ ఆధ్వర్యంలో యువకులకు వాలీబాల్ టోర్నమెంట్ పోటీలను ఎస్ఐ వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వాలీబాల్ పోటీల్లో 12 జట్లు పాల్గొనగా వాలీబాల్ ఫైనల్ మ్యాచ్‌లో సేవాలాల్ టీం ప్రతిభ చాటింగ్ మొదటి స్థానంలో విజేతగా నిల్వగా రన్నర్ అప్ గా మామిడిమాడ జట్టు నిలిచినట్లు క్రీడల నిర్వాహకులు ఎస్ఐ వెంకటేష్‌గౌడ్ తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీపీ కృష్ణ నాయక్ మాట్లాడుతూ క్రీడలు యువతకు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని అన్నారు. యువకులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి క్రీడల్లో ప్రతిభ చాటాలని అన్నారు. ప్రతి నిత్యం వ్యాయమం చేయడం వల్ల శారీరక బలంతో పాటు మానసికంగా దృఢంగా ఉంటారని అన్నారు. అనంతరం వాలీబాల్ క్రీడలో ప్రతిభ చాటిన జట్లకు మెమొంటోలను బహుకరించారు.



వాలీబాల్ క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎస్ఐ వెంకటేష్

పోలీస్ శాఖ వారు నిర్వహించిన క్రీడల పట్ల ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కృష్ణా నాయక్, సర్పంచ్ క్యామ వెంకటరమణ, తహసిల్దార్ భానుప్రకాష్, ఎంపీడీఓ విజయ్ కుమార్, ఎస్ఐ వెంకటేష్ గౌడ్, వనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సత్యనారాయ, జాతీయ క్రీడాకారుడు యాదయ్య, పోలీసు సిబ్బంది, యువకులు పాల్గొన్నారు.

# మానవునికి రెండు కండ్లు చాలా ప్రధానమైనవి

● ప్రతి ఒక్కరూ ఉచిత కంటి వైద్య శిబిరం సద్వినియోగం చేసుకోవాలి : సర్పంచ్ వెంకటస్వామి

**పెద్దమందడి, జనవరి 10 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని పాతగ్రామపంచాయితీ ఆవరణలోనే గ్లోబల్ ఏజెల్ స్వచ్ఛంద సంస్థ, లైన్స్ క్లబ్ ఆప్ మాతృ శక్తి సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని అశ్విని రాధమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక సర్పంచ్ వెంకటస్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవ శరీరానికి రెండు కండ్లు చాలా ప్రధానమని అన్నారు. ప్రతి ఒక్కరు కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కంటి చూపు ఉంటే ఏదైనా చేసుకోవచ్చు అని అన్నారు. 150 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా 60మందికి ఉచిత కంటి శాస్త్ర శిక్ష కోసం ఎమ్మెస్ రెడ్డి లయన్స్ కంటి ఆసుపత్రికి తరలించినట్లు వారు తెలిపారు. అదే విధంగా గ్లోబల్ ఎంజెల్స్ సంస్థ వ్యవస్థపకురాలు ప్రాముఖ్య సంస్కర్త యమునా పాఠక్ మాట్లాడుతూ మన దేశంలో కంటి సమస్యలతో బాదపడుతున్న వారి సంఖ్య 2.5లక్షల వరకు నేత్రదాన అవసరం ఉందని అన్నారు. ప్రతి ఒక్కరు నేత్రదానం చేసేందుకు ముందుకు రావాలని అన్నారు. ఏటా పిల్లల నుండి పెద్దల వరకు కంటి సమస్యలతో బాధపడుతున్నారని అన్నారు. సరైన వైద్యసేవలు అందించకపోవడంతో పూర్తిగా కంటి చూపులు కోల్పోతున్నారని అన్నారు. అలాంటి వారికి కంటి చూపులు అందించాలనే లక్ష్యంతో వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ సురేష్, లైన్ క్లబ్ సభ్యులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి, అశ్విని రాధ, నరేందర్, కల్పన, బాబన్న, గణేష్, రమేష్, గోవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.



కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించిన స్థానిక సర్పంచ్ వెంకటస్వామి

# మహిళలు ఆర్థికంగా ఎదగాలి:అదనపు కలెక్టర్



**పెద్దమందడి, జనవరి 10 ప్రభాతవార్త:** మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే కుటుంబాలు అభివృద్ధి చెందుతాయని జిల్లా అదనపు కలెక్టర్ ఆశీశ్ సంగ్వాన్ అన్నారు. మంగళవారం కొండా లక్ష్మణ్ బాపూజీ ఉద్యాన కళాశాల మోజర్లలో మహిళా సంఘాల సభ్యులకు కళాశాల ఆధ్వర్యంలో నాచురల్ కూరగాయ పండ్లతో సబ్బులు, షాంపూలు, నాచురల్ అగరభత్తులు, లెమన్‌గ్రాస్ తో ఆయిల్ తయారు చేయి విధానం పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మహిళా సంఘాల సభ్యులు ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోని స్వతహాగా వస్తువులను తయారు చేసి మార్కెటింగ్ చేయాలని అన్నారు. ఇప్పుడున్న పరిస్థితిలో ప్రజలు సేంద్రియతో తయారైన వస్తువులపై మక్కుల చూపిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో ఉద్యాన కళాశాల డీన్, అధ్యపక బృందం, శాస్త్రవేత్తలు, ఎంపీడీఓ అఫ్జలుద్దీన్, ఏపీఎం వెంకన్న, సీసీ కాశీనాథ్, రాణి, ఆంజనేయులు వివిధ గ్రామాల మహిళా సంఘాలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆత్మవిశ్వాసం ఉంటే ఏదైనా సాధించవచ్చు



సాయిప్రసాద్ గౌడ్‌ని సన్మానిస్తున్న మనిగిల్ల పాఠశాల ఉపాధ్యాయ బృందం

**పెద్దమందడి, జనవరి 10 ప్రభాతవార్త:** ఈ మాసం మన అతిథి కార్యక్రమంలో భాగంగా మనిగిల్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అమెరికాలోని కొలరాడో యూనివర్సిటీ ప్రొఫెసర్ శ్రీసాయి ప్రసాద్ గౌడ్ మనిగిల్ల పాఠశాల విద్యార్థులు ఇష్టాగోష్టి నిర్వహించారు. ఒక మధ్యతరగతి కుటుంబ నుండి కష్టపడి చదివి అమెరికాలో కొలరాడో యూనివర్సిటీలో ప్రొఫెసర్ గా రానిస్తున్న వైనాన్ని సాయిప్రసాద్ గౌడ్ విద్యార్థులకు వివరించారు. కేవలం ఆత్మ విశ్వాసం ఉంటే పట్టుదలతో దేనినైనా సాధించవచ్చు అని విద్యార్థులకు సూచించారు. మనిగిల్ల పూర్వ విద్యార్థి బాల్‌రెడ్డి అందజేసిప డిజిటల్ కకంప్యూటర్ ల్యాబ్ ను పరిశీలించారు. విద్యార్థులందరు ఒక్కొక్క అంశంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేయాలని సూచించారు. తరువాత పాఠశాల విద్యార్థులు తమ సందేహాలను అడిగి నివృత్తి చేసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయ బృందం శ్రీసాయి ప్రసాద్‌గౌడ్‌ని సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మనిగిల్ల ప్రధానోపాధ్యాయులు పి.శంకర్ గౌడ్, ఉపాధ్యయ బృందం నాగేశ్వరమ్మ, విష్ణువర్ధన్, విజయ్ కుమార్, చంద్రకళ, సురేఖ పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిబంధనల ప్రకారం లే అవుట్లు ఏర్పాటు చేయాలి



లే అవుట్లు పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ ఆశీశ్ సంగ్వాన్

**వనపర్తి ప్రతినిధి, జనవరి 10 ప్రభాతవార్త:** ప్రభుత్వ నిబంధనల ప్రకారం లేఅవుట్లు ఏర్పాటు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ ఆశీశ్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం వనపర్తి మున్సిపాలిటీ పరిధిలో లేఅవుట్ కమిటీ సభ్యులతో కలిసి లేఅవుట్లు పరిశీలించారు. ఎస్పీ కార్యలయ సమీపంలోని రోడ్డు వెడల్పు పనులు గణేష్ నగర్ ప్రాంతాలలో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఈఈ మల్లయ్య, ఈఈ దేశ్యానాయక్, మున్సిపల్ కమీషనర్ విక్రమ్‌సింహారెడ్డి, విద్యుత్ ఏఈ లైన్మెన్లు తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ లీడర్ ఎలక్షన్స్

**మహ్మదాబాద్, జనవరి 10 ప్రభాతవార్త:** జడ్పీహెచ్ఎస్ బాలుర మహ్మదాబాద్‌లో స్కూల్ లీడర్ ఎలక్షన్స్ జనవరి 2023 మాదిరి ఎన్నికలు నిర్వహించడం జరిగింది. స్టేట్ ఎలక్షన్ కమిషన్ విధి విధానాలతో పూర్తిస్థాయి అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ స్థాయిలో పోలీస్ బందోబస్తు, జిల్లా ఎన్నికల అధికారులు, ప్రెసిడెంట్, అధికారులు, పోలింగ్ ఆఫీసర్లు, నిజమైన బ్యాలెట్ పత్రాలను తలపించేలా బ్యాలెట్ పత్రాలు, సిరామార్కు, కౌంటింగ్ ఏర్పాట్లు ఇలా ప్రతీది నిజమైన ఎన్నికలను తలపించేలా నిర్వహించారు. ఎన్నికల్లో జిల్లా ఎన్నికల అధికారిగా సాబీర్‌ఖాన్, అదనపు ఎన్నికల అధికారులుగా సాయిరాం సురేష్ ఎస్పీగా విధులు నిర్వహించారు. పది మంది విద్యార్థులు పోటీలో నిలవగా వెంకటేష్ 129 ఓట్లతో పాఠశాల లీడర్‌గా ఎన్నికయ్యాడు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఈఓ వెంకటయ్య, ఎస్సై సైదయ్య, గ్రామసర్పంచ్ పార్వతమ్మ రాజేశ్వర్‌లు పాల్గొన్నారు. కార్యక్రమంలో ముఖ్య భూమిక వహించిన పాఠశాల సాంఘిక ఉపాధ్యాయులు ప్రభు హుస్సేన్, సత్తయ్యలను పాఠశాల బృందం ముఖ్య అతిథులు సన్మానించడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరెడ్డి, ఉపాధ్యాయులు జైపాల్‌రెడ్డి, పిఆర్‌టియు అధ్యక్షులు విజయానంద్‌రెడ్డి, పాఠశాల బృందం బాలరాజు, షంషేర్ శ్రీనివాసులు, పాల్గొన్నారు.



